బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

అభివృద్ధి చేసిన మంత్రి వేములకే మద్దతుగా ఉంటామన్న నేతలు

వేల్పూర్, అక్టోబర్ 22 : సీఎం కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ పథకాలు, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులైన కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సుమారు 40 మంది బీఆర్ఎస్ నాయకుడు రాజాగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుణవీర్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేసీఆర్ సర్కార్ వచ్చిన తర్వాత పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని, మంత్రి వేముల కృషితో బాల్కొండ నియోజకవర్గంలోని పల్లెలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. పార్టీలు, రాజకీయాలకతీతంగా అందుతున్న సంక్షే మ పథకాలు, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తొమ్మిదేండ్లలోనే అభివృద్ధి చేసి చూపించిన మంత్రి వేములకు తోడుగా నిలబడేందుకు బీఆర్ఎస్ లో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా సమక్షంలో ..

ఖిలీల్‌వాడి, అక్టోబర్ 22 : నగరంలోని బీజేపీ సీనియర్ నాయకుడు, విద్యుత్‌శాఖ కార్మిక విభాగం నాయకుడు పంచరెడ్డి లక్ష్మణ్‌తోపాటు కార్యకర్తలు ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బిగాల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు దారం సాయిలు, మల్లేశ్ యాదవ్, ఆకుల శ్రీశైలం, ముత్యాలు, ప్యాట సంతోష్, బాల్‌కిషన్, ఆకుల శ్రీను, ప్రవీణ్‌గౌడ్, సురేశ్, రంగు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

కార్యక్రమంలో మాట్లాడుతున్న సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి

- బాన్సువాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా..
- స్వరాష్ట్రంలోనే గ్రామాలు, తండాలకు పుష్కలంగా నిధులు
- కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి, అక్టోబర్ 22: సీఎం కేసీఆర్ సహకారంతో రూ. 500 కోట్లతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం ఆయన పొతంగల్ మండలం జల్లాపల్లి అబాదిలో సేవాలాల్, జగదాంబ మాత నూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి తండాలో జగదాంబ మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరుచేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే గ్రామాలు, తండాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు వస్తున్నాయన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ రూ.500 కోట్ల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఇచ్చినట్లు తెలిపారు. తన కుటుంబానికి మొదటి నుంచి బంజారాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. రాజకీయంగా వారు ఎప్పుడూ తన వెంటే ఉంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 35 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చినట్లు చెప్పారు.

కర్ణాటకలో కరెంటే దిక్కులేదు....

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో మాయ మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, నేడు అక్కడ కరెంటే దిక్కు లేదన్నారు. తాగునీరు లేక అక్కడి ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని తెలిపారు. కర్ణాటకలోకాంగ్రెస్‌కు ఓటు వేసి నేడు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మవద్దని సూచించారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే అక్కడ సీఎం కేసీఆర్ ఉండాలని, ఇక్కడ పోచారం ఉండాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వివేక్, ఉప సర్పంచ్ బీమానాయక్, పౌర దేవి మహరాజ్ బాబూసింగ్, బద్యానాయక్, జడ్పీటీసీ శంకర్‌పటేల్, వైస్ ఎంపీపీ గంగాధర్‌పటేల్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ సిరాజ్, కిశోర్‌బాబు, ఎంపీటీసీ రాములు, వైస్ ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ ఎజాజ్‌ఖాన్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- కార్యకర్తలకు ఎల్లవేళ లా అండగా ఉంటాం
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 22: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలకు వెళ్లి ప్రజలకు వివరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం ఉంటుందన్నారు. దాదాపు రూ. 3వేల కోట్లతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఆర్మూర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు అంతజి హాజారి మదన్‌మోహన్, ఆయన కుమారుడు సతీశ్, మాక్లూర్ మండలం మాందాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు, ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు రాజాగౌడ్, ఉపాధ్యక్షుడు చిగుర్ల మల్లేశ్, జనరల్ సెక్రటరీ ఆది శ్రీను, నాయకులు అబ్బులు, సిద్దు, మురళి, పెంటయ్య, నందిపేట మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కాలనీ సభ్యులు ఉన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పండిత్ ప్రేమ్, జన్నేపల్లి రంజిత్, సీఏ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 22: రూరల్ సెగ్మెంట్ నుంచి ప్రజలు తనను రెండుసార్లు గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రూ.వేలాది కోట్లతో గ్రామగ్రామాన అభివృద్ధి పనులు చేపట్టానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ ఆశీర్వదించాలని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. రూరల్ మండలంలోని గుండారం గ్రామంలో మండల స్థాయి ముస్లింలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందూముస్లింలు తనకు రెండు కళ్లలాంటి వారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని తెలిపారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సమైక్య పాలనలో నిధుల కొరతతో గ్రామాలు, పట్టణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాడ్డాక పరిస్థితి మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పల్లెల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు. అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇచ్చి వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను మతం పేరిట రెచ్చగొడుతూ విధ్వంసాలకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. ఎమ్మెల్యే మసీదు కోసం ప్రభుత్వ స్థలం కేటాయించి రూ.5 లక్షలు నిధులు మంజూరుచేశారని అండగా నిలిచారని మైనార్టీ నాయకులు తెలపగా.. మరో రూ.10లక్షలు మంజూరు చేస్తానని బాజిరెడ్డి హామీనిచ్చారు.అనంతరం ఎమ్మెల్యే బాజిరెడ్డిని మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, ఎంపీపీ అనూష ప్రేమ్‌దాస్, సీనియర్ నాయకులు బాగర్తి బాగారెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ అంకల గంగాధర్, నుడా డైరెక్టర్ ముస్కె సంతోష్, కార్పొరేటర్ కొర్వ లలితా గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.